ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- మిల్లుల వద్ద తాలు పేరుతో కోతలు వద్దు
- కలెక్టర్లు, అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు

నాగర్‌కర్నూల్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్లు, అధికారులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 2: జిల్లాల్లో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొను గోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అధికారులతో కలిసి ధాన్యం కొను గోలుపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కాగా కొను గోళ్లు తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డీఎస్. చౌహాన్ అధికారులకు సూచించారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రణాళికా ప్రకారం కొను గోలు పూర్తి చేయాలని, అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామగ్రిని వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ధాన్యం కోతలు చేయవద్దని, కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొను గోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావ డానికి వీలు లేదన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొను గోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని మంత్రి రైతులను కోరారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. రైస్ మిలర్లతో సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో కొను గోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్లతో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయం, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన మండల నాయకులు

ఎంపీ అరుణను కలిసిన బీజేపీ నాయకులు

ఊర్కొండ, నవంబర్ 2 : మహబూబ్‌నగర్ ఎంపీ అరుణను మండలానికి చెందిన బీజేపీ నాయకులు హైదరాబాద్‌లోని ఎంపీ నివాస గృహంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊర్కొండ మండలంలో ఉన్న 167 జాతీయ రహదారిపై 3కిలో మీటర్ల మేర డివైడర్‌తో కూడిన నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేయాలని ఎంపీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించి ఎంపీ నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమేశ్‌కు ఫోన్ చేసి మండలంలోని 167 జాతీయ రహదారిపై డివైడర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, ఆంజనేయులు, బచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సదరం క్యాంప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : ఈనెల 6వ తేదీ నుంచి జిల్లాలో సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేసు శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, నూతన, రెన్యూవల్ సదరం సర్టిఫికెట్లు పొందుటకు ఈనెల 4వ తేదీన ఉదయం 10:45 గంటల నుంచి మీసేవాలో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ ఆధారంగా నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ దవాఖానలో నిర్వహించే క్యాంప్‌నకు హాజరుకావాలని సూచించారు. ఈనెల 7, 14, 21, 28వ తేదీల్లో శారీరక దివ్యాంగులకు, 11, 18వ తేదీల్లో వినికిడి లోపం వారికి, 6, 25 తేదీల్లో కంటిచూపు లోపం గల వారికి, 12, 19, తేదీల్లో మానసిక దివ్యాంగులకు క్యాంప్ నిర్వహించారన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలి

చెత్త సేకరణను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ షేక్

కల్వకుర్తి, నవంబర్ 2 : స్వచ్ఛ కల్వకుర్తిలో భాగంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీలో చెత్తసేకరణ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త సేకరణ వాహనంలో వేయాలని ఆయా కాలనీవాసులకు కమిషనర్ సూచించారు. అదేవిధంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. రోడ్డపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయవద్దని కాలనీవాసులకు చెప్పారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, ఇంటింటి సర్వేలో భాగంగా శనివారం కల్వకుర్తి మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో పర్యావరణ అధికారి శివ, మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ, మహిళా గ్రూపు ఆర్‌పీలు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు ఉద్యమం

చార కొరెడ, నవంబర్ 2: భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణ కోసం ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా నేత బాలస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాడి వెల్ఫేర్ బోర్డు సాధించుకున్నారని, ఆ వెల్ఫేర్ బోర్డు నుంచి కార్మికులకు 11 రకాల స్కీంలు అందుతున్నాయన్నారు. అందులో ప్రభుత్వం నాలుగు రకాల స్కీంలు టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పజెప్పి వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, వెంకటయ్య, రాములు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- కల్వకుర్తి ఆర్డీవో శ్రీను

కల్వకుర్తిరూరల్ : సర్వేపై సూచనలు చేస్తున్న ఆర్డీవో

కల్వకుర్తిరూరల్, నవంబర్ 2 : గ్రామాల్లో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కల్వకుర్తి ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి శ్రీను సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకట్రాముడు ఆధ్వర్యంలో ఇన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో హాజరై మాట్లాడారు. ఇన్యుమరేటర్లు సర్వే నిర్వహించేటప్పుడు పొరబాట్లకు అవకాశం ఇవ్వకుండా తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సర్వే నిర్వహించే ఒక రోజు ముందు ఆధార్, రేషన్, ధరణి పాస్ పుస్తకాలను ప్రజలు సిద్ధం ఉంచుకునేలా గ్రామాల్లో చాటింపు వేయించాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి కుటుంబ సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌నాయక్, ఎంపీవో సునీత, ఏపీఎం శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, నవంబర్ 2 : కులగణన సర్వేపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో రాఘవులు శనివారం తెలిపారు. గతంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బందికి సర్వేపై శిక్షణ ఇవ్వగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

కోడేరులో..

కోడేరు, నవంబర్ 2 : బీసీ కులగణన కోసం ఈనెల 6వ తేదీ నుంచి ప్రభుత్వం నిర్వహించే సమగ్ర ఇంటింటి సర్వే పత్రాలను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రావణ్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లోని సర్వే అధికారులు ఇండ్ల వివరాలను సేకరించి సర్వే పూర్తి చేసిన ప్రతి ఇంటికీ స్టిక్కర్ అతికించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, నవంబర్ 2 : ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి అన్నారు. శనివారం వెల్దండ మండల పరిషత్ కార్యాలయంలో ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 53 అంశాలతో ఇంటింటి సర్వే ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ బాధ్యతయుతంగా సర్వేని సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంఈవో చంద్రుడు, ఎంపీవో లక్ష్మణ్, ఏపీవో ఈశ్వర్‌జీ ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, నవంబర్ 2 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయులకు సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాలలకు చెందిన టీచర్లకు సర్వే చేసే విధానాన్ని ఎంపీడీవో లక్ష్మిదేవి వివరించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సామాజిక, ఆర్థిక స్థితిగతులను సర్వే పత్రాలపై పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ రామకృష్ణయ్య, ఎంఈవో సత్యనారాయణశెట్టి, ఎంపీవో రాములునాయక్ ఉన్నారు.

లింగాలలో..

అచ్చంపేట, నవంబర్ 2 : సమగ్ర కుటుంబ సర్వేపై శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ పాండునాయక్ మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు రేషన్‌కార్డు, ఆధార్, పట్టా దాటు పాసు పుస్తకం అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీవో చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, నవంబర్ 2: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాయలంలో ఎంపీడీవో వెంకటయ్య, తాసీల్దార్ శైలేంద్రకుమార్ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించేందుకు సెకండరీ గ్రేడ్ టీచర్లకు శనివారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 6 నుంచి 18వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేయడానికి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను కేటాయించింది. ఇందులో భాగంగా సర్వే చేసే విధానంపై ప్రజల జీవన స్థితిగతులను వివరించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే వాల్‌పోస్టర్లను మండలకేంద్రంలోని జీపీ ఆవరణలో మండల కార్యాలయ, పంచాయతీ సిబ్బంది, వీవోలు వివిధ పార్టీల నాయకులు శనివారం విడుదల చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఎన్యుమరేటర్స్‌తో కలిసి ఇంటింటికి తిరిగి స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో డీటీ రావూఫ్, ఎంఈవో బాలకిషన్, ఏఈ రుక్మానంద, ఏపీవో రఘు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్, నవంబర్ 2: మండలంలోని నడింపల్లిలో నిర్వహిస్తున్న సర్వే గుర్తింపు స్టిక్కర్ ప్రక్రియను ఎంపీడీవో మధుసూదన్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. అలాగే మండలంలోని సింగారంలో ఇంటింటి గుర్తింపు స్టిక్కర్లు వేసినట్లు పంచాయతీ కార్యదర్శి మంజుల తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిరంజన్, ఐకేపీ సీసీ వెంకట్, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు అలివేలు, వీఏవో సరిత పాల్గొన్నారు.

చారకొండలో..

చార కొరెడ, నవంబర్ 2 : ప్రభుత్వం కులగణనలో భాగంగా ఈనెల 6 నుంచి చేపటనున్న సర్వేపై మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇసాక్ కొయ్సేన్ మాట్లాడుతూ కులగణనలో ప్రభుత్వం ఆదేశించిన అంశాలపై సమగ్రంగా సర్వే చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు కులగణన సర్వేపై నిర్లక్ష్యం వహించొద్దన్నారు. అదేవిధంగా కులగణన సర్వేలో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ సునీత, ఎంపీవో వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

వెల్దండ, నవంబర్ 2 : దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి వెల్దండ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ విష్ణువర్ధన్ రెడ్డిఇందుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. హైదరాబాద్‌లోని షేక్‌పేటలో నివాసముండే గుండాల మాణిక్యం నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం తుమ్మెన్ పేటకు చెందిన చింత బాలరాజు, మరో ఇద్దరు మైనర్లతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇటీవల వంగూర్ మండలం రంగాపూర్‌లో, కల్వకుర్తి మండలం లింగాసానిపల్లిలో దొంగతనాలకు పాల్పడ్డారు. హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తుండగా, అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా, దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారన్నారు. హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో మాణిక్యంపై ఇప్పటికే కేసులు నమోదైనట్లు తెలిపారు. వారి నుంచి 9తులాల బంగారు ఆభరణాలు, 1.20 కేజీల వెండి, రూ.50వేల నగదు, 2 సెల్‌ఫోన్లు, ఎర్టిగా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు వెల్లడించారు. దొంగలను పట్టుకునేందుకు కృషి చేసిన ఎస్సైలు మహేందర్‌రెడ్డి, కురుమూర్తి, సిబ్బంది ఆంజనేయులు, రాంబాబు, యాదగిరి, కిశోర్‌రెడ్డి, కల్వకుర్తి డీఎస్పీ, వెల్దండ సీఐలను ఎస్పీ అభినందనలు తెలిపారు.

స్నేహపూర్వకంగా మెలగాలి

శ్రీశైలం, నవంబర్ 2 : శ్రీశైల మహా క్షేత్రంలో వైభవంగా జరిగే కార్తీకమాస సోత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులతో స్నేహపూర్వకంగా మెలగాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ పోలీస్ అధికారులకు సూచించారు. ప్రధానంగా సమస్యాత్మక వైభవ శివసదన్ గేటు వద్ద అధికంగా బందోస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. మాసాంతం బందోబస్తుకు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధుల్లో హాజరవుతున్నారని తెలిపారు.

బ్యాంకు సేవలపై కళాజాత

పెద్దకొత్తపల్లి, నవంబర్ 2 : మండలంలోని సాతాపూర్‌లో శనివారం సొసైటీ ఫర్ సోషల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాశ్యత కళాకారుల బృందం బ్యాంకు సేవలపై కళా జాత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మన్సూర్, రూపేశ్, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

అక్షరాస్యత పెంపునకు కృషి చేద్దాం

- అదనపు కలెక్టర్ సీతారామారావు

వీసీలో అధికారులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

నాగర్‌కర్నూల్, నవంబర్ 2: అక్షరాస్యత పెంపునకు కృషి చేద్దామని అదనపు కలెక్టర్ సీతారామారావు పేర్కొన్నారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం హైదరాబాద్ నుంచి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఉషారాణి జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ నుంచి డీఈవో, డీడబ్ల్యూ, డీఆర్‌డీఏ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్‌లో భాగంగా 15 ఏండ్ల నుంచి 35 ఏండ్లలోపు గల 27,158 నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి వలంటీర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10,863 మంది పురుషులు 16,295 మంది మహిళలను మొదటి దశలో అక్షరాస్యులుగా మార్చడానికి విద్యార్థులు స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వామ్యం చేశామని వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అక్షరాస్యత శాతం 54గా ఉందని, అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు అధికారులు, యువకులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1,81,350 మంది నిరక్షరాస్యులలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్‌లో భాగంగా మొదటి దశలో గుర్తించబడిన 27,158 అక్షరాస్యులుగా మార్చడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా వయోజన విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీడబ్ల్యూవో అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కల్వకుర్తి రూరల్/అచ్చంపేటటౌన్/తిమ్మాజిపేట, నవంబర్ 2 : కల్వకుర్తి మండలం గుండూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అక్షిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, పీడీ ప్రకాశ్ శనివారం తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కోయిలకొండ మండలంలో శుక్రవారం నిర్వహించిన అండర్ –14 బాలికల ఖోఖో పోటీల ఎంపికలో విద్యార్థిని అక్షిత చక్కటి ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని విద్యార్థి అక్షిత కామారెడ్డి జిల్లా పోసాని పేటలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్షితను శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి క్రీడలకు అచ్చంపేటలోని ఎంఎస్ఎన్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ డివిజన్ స్థాయి ఆటల్లో అండర్–14 విభాగంలో పాత్లావత్ కృష్ణనాయక్ ఉత్తమ ప్రదర్శన ఇచ్చి రాష్ట్రస్థాయికి ఎంపిక యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఆటల తోపాటు చదువులో కూడా రాణించి పాఠశాల, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి శిరీష రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం సత్యనారాయణశెట్టి తెలిపారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో చక్కని ప్రతిభ కనబర్చిన శిరిష రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సీఎంరెడ్డి, వెంకటయ్య, రాజేందర్, సైదులు యాదవ్, ఉపాధ్యాయులు, జీహెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర పొందాలి

- ఎమ్మెల్యే నారాయణరెడ్డి

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, నవంబర్ 2 : కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సీసీఐ ఆధ్వర్యంలో కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గేట్ వద్ద జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొను గోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నారాయణ రెడ్డిప్రారంభించారు. పత్తి కొను గోళ్లలో దళారులను నమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పత్తిని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కులగణనపై నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.

మెస్‌చార్జీలు పెంచడంపై విద్యార్థుల హర్షం

అచ్చంపేట/అచ్చంపేటరూరల్/అమ్రాబాద్/కల్వకుర్తి, నవంబర్ 2: తెలంగాణ ప్రభుత్వం వసతిగృహాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట పట్టణంలోని అంబటిపల్లి బీసీ గురుకుల బాలుర పాఠశాలలో శనివారం విద్యార్థులు, అధ్యాపకులు కేక్‌కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అచ్చంపేట మండలం ఐనోల్ బాలికల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పెంచిన మెస్ చార్జీల పెంపుపై శనివారం ప్లకార్డులు ప్రదర్శించి హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ పుష్పలత మాట్లాడారు. సంక్షేమ విద్యాలయాల వసతి గృహాల్లో కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచినందుకు అమ్రాబాద్ మండలం మన్ననూర్ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు శనివారం ప్లకార్డులతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు సరిపోక ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గుర్తించి చార్జీలు పెంచడం సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మెస్ చార్జీలు పెంచడం పట్ల శనివారం కల్వకుర్తి బీసీ బాలుర గురుకుల పాఠశాలలో సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు ఏటీపీ వెంకటేశ్, అర్జున్, రాముడు, లచ్చగౌడ్, కాశన్న, శ్రీనివాస్, నిర్మల, స్వప్న, హిమజ, సరస్వతి, వైస్ ప్రిన్సిపాల్ వినయశీల, డిప్యూటీ వార్డెన్ ఉమాదేవి, అధ్యాపకురాలు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరులపై దాడి : కేసు నమోదు

నాగర్‌కర్నూల్, నవంబర్ 2: గొర్రెల కాపరులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు దాడిచేసి గాయపరిచిన ఘటన నాగర్‌కర్నూల్ పట్టణంలో చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ మండలం బొందలపల్లి గ్రామానికి చెందిన కొందరు కాపరులు గొర్రెలను మేతకు నాగర్‌కర్నూల్ పట్టణ శివారు భూములోకి తీసుకొచ్చారు. ఈక్రమంలో నాగర్‌కర్నూల్ బస్సు డిపో ప్రాంతంలో గల ఓ వెంచర్‌లోకి మేతకు తీసుకెళ్లగా రియల్టర్లు తమ వెంచర్ల మీదగా గొర్రెలను ఎందుకు తీసుకొస్తున్నారంటూ అకారణంగా కర్రలు, రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. దీంతో బాధితులు రాముడు, బాల్‌చంద్రయ్య శనివారం నాగర్‌కర్నూల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ వెల్లడించారు.

నలుగురు యువకుల బైండోవర్

తాడూరు, నవంబర్ 2 : మండలంలోని ఇంద్రకల్ గ్రామానికి చెందిన నలుగురు యువకులను స్థానిక తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై గురుస్వామి శనివారం తెలిపారు. గ్రామంలో కొన్ని రోజులుగా ప్రతి విషయంలో తలదూరుస్తూ గొడవలకు పాల్పడుతున్న నలుగురు యువకులను బైండోవర్ చేశారు. అనంతరం ఎస్సై గురుస్వామి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : అధికవడ్డీకి ఆశపడి ఓ వ్యక్తికి డబ్బులు ఇచ్చి అతను మోసగించ